భూసేకరణ పనులు వేగవంతం చేయండి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూలై 22 : కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు కోసం భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూసేకరణ, దుబ్బపల్లి గ్రామానికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, కేటీపీపీ భూముల సరిహద్దుల ఏర్పాటు, తాడిచర్ల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ తదితర అంశాలపై జెన్కో, రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాడిచర్ల నుంచి గణపురం మండలం చెల్పూరు కేటీపీపీకి దాదాపు 17 కిలోమీటర్లకు 133 ఎకరాల భూమి సేకరణ చేయాల్సి ఉండగా, సుమారు 14 కిలోమీటర్లు భూసేకరణ జరిగిందని, భూ నిర్వాసితులకు పరిహారం అందించామని, మిగిలిన 3.5 కిలోమీటర్ల వరకు భూ సేకరణను వేగవంతం చేయాల్సి ఉన్నందున నిర్వాసితులతో మాట్లాడి భూ సేకరణ చేయాలన్నారు. కాకతీయ లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నుంచి కేటీపీపీ వరకు ఏర్పాటు చేయబోయే మరో కన్వేయర్ బెల్ట్ కోసం సేకరించిన భూమి ఆక్రమణ కాకుండా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాలెన్స్ అసైండ్ భూములకు ఎంజాయ్‌మెంట్ సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేటీపీపీ నిర్మాణంలో భూములు కోల్పోయిన దుబ్బపల్లి గ్రామాన్ని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, తాడిచర్ల భూ నిర్వాసితులకు ఇంటి స్థలాలకు బదులు పరిహారం ఇవ్వడానికి చర్యలు చేపట్టాలన్నారు. కాపురం గ్రామం వద్ద అబాది– భూమి 6.31 ఎకరాల కోసం అవార్డు చేయాలని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, కేటీపీపీ సివిల్ ఇంజినీర్ రామ ముత్యాలరావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి సర్కారు కృషి

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- బొగత వద్ద మహిళా శక్తి క్యాంటీన్, వెంకటాపురం (నూ)లో కళాశాల తరగతి గదుల ప్రారంభం

వాజేడు : ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించి, మాట్లాడుతున్న మంత్రి సీతక్క

వాజేడు/ వెంకటాపురం (నూగూరు), జూలై 22 : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చేందేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, దానిని మహిళా సంఘాలు ఉపయోగించుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె బొగత జలపాతం వద్ద ఇందిర మహిళా శక్తి క్యాంటిన్, వెంకటాపురం (నూగూరు) మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల తరగతి గదులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కలెక్టర్ టీఎస్ దివాకరతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి వరద ఉధృతి, బొగత జలపాతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. వెంకటాపురంలో విద్యార్థులు తరగతి గదిలో తమకు బెంచీలు కావాలని కోరగా స్పందించిన మంత్రి అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు వారి సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతులను సమరిపంచారు. మంత్రి మాట్లాడుతూ గోదావరి వరదలతో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఓఎస్డీ మహేష్ బాబా గీతే, డీఎఫ్‌వో రాహుల్‌కిషన్ జాదవ్, వెంకటాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు చీడెం మోహన్ రావు, వైస్ ఎంపీపీ సయ్యద్‌హుస్సేన్, ఎంపీటీసీ కొండవర్తి సీతాదేవి, ప్రకాశ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులను సన్మానించిన మంత్రి

ములుగురూరల్ : సుదూర ప్రాంతమైన పెనుగోలు గ్రామానికి వాగులు, వంకలు, గుట్టలు దాటి వైద్య సేవలు అందించినందుకు డీఎంహెచ్‌వోతో పాటు పలువురు వైద్యాధికారులను మంత్రి సీతక్క తన క్యాంపు కార్యాలయంలో సోమవారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ డీఎంహెచ్ అల్లెం అప్పయ్య, వాజేడు వైద్యులు మహేందర్, మధుకర్, సిబ్బంది రజని, ప్రసాద్, రమేశ్ సేవలను కొనియాడారు. అలాగే మారుమూల ప్రాంతాలైన ఐలాపూర్, పోచాపూర్, బుల్లెపల్లి, నర్సాపూర్, అల్లిగూడెం, బంధాల, సీతారామ్‌పూర్, ముత్తారం, కలిపాకతో పాటు దాదాపు 61 గొత్తికోయగూడాల్లో నివసిస్తున్న ప్రజలకు దేవుళ్ల వలే మనస్ఫూర్తిగా సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జూలై 22 : ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్‌లో వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన 16 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి ప్రతి ఫిర్యాదుపై విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యతని ఎస్పీ కిరణ్‌ఖరే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల క్రమేపి ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. అది ఒక వ్యసనంగా మారి నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడ యినా గంజాయి సేవించిన, అమ్మినా, రవాణా చేసినా, ఏదేని డ్రగ్స్ సమాచారం గురించి తెలిస్తే 87126 58111 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వారికి ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

సింగరేణిని ఆర్థికంగా నిర్వీర్యం చేసే కుట్ర

భూపాలపల్లి టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య

మాట్లాడుతున్న సమ్మయ్య

భూపాలపల్లి రూరల్, జూలై 22 : రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ఆర్థికంగా నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదని, దీనిని కార్మికులంతా తిప్పికొట్టాలని భూపాలపల్లి టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య పిలుపునిచ్చారు. సోమవారం టీబీజీకేస్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ రక్తాన్ని చెమటగా మార్చి కష్టపడి పనిచేసే కార్మికులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించే ప్రయత్నం చేసే సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ కుట్రలకు తలొగ్గి సివిల్స్‌కు సమాయత్తమవుతున్న సుమారు 400 మందికి రూ.లక్ష చొప్పున అందించే చర్యను తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. సింగరేణి విద్యా సంస్థలను కాపాడే చర్యలకు చరమ గీతం పాడి, సామాజిక తోడ్పాటు పేరుతో సింగరేణితో సంబంధం లేని వారికి ఆర్థిక తోడ్పాటు అందించడం సరైన పద్ధతి కాదన్నారు. కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలన్నారు. భూపాలపల్లి ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నా అవేమీ పట్టని యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి వంత పాడుతూ కోట్ల రూపాయలు దుబారా చేస్తున్నదన్నారు. ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల పక్షాన ఆలోచించడంలేదని ఆరోపించారు. రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థను భ్రష్టు పట్టించే చర్యలకు ఒడికడుతున్నారని మండిపడ్డారు. కుట్రలకు వ్యతిరేకంగా చేపట్టే పోరాటాల్లో కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు నల్లబెల్లి సదానందం, రత్నం అవినాశ్, కుమార్, అన్నాడి మల్లారెడ్డి, కిరణ్, మచ్చ వెంకన్న పాల్గొన్నారు.

ఉద్యోగులు క్రమశిక్షణతో పనిచేయాలి

భూపాలపల్లి రూరల్, జూలై 22 : సింగరేణి సంస్థలో కొత్తగా చేరుతున్న ఉద్యోగులు క్రమశిక్షణతో పనిచేయాలని భూపాలపల్లి సింగరేణి జీఎం సయ్యద్ అబీబ్ హుస్సేన్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఎనిమిది మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం పొందడం అదృష్టంగా భావించి, సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏజీఎం జ్యోతి, సీఎంవోఏఐ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, డీజీఎం సురేఖ, డీవైపీఎం శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే
- జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష

గణపురం : చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, జూలై 22: అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వర్షాలతో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారు జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో అత్యవసర సేవలు అందించడానికి అధికారులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. కాళేశ్వరం వద్ద గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్నదన్నారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల్లో గేట్లన్నీ ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నట్లు తెలిపారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, గ్రామాల్లో చెరువులు కుంటలు నిండి మత్తళ్లు దుంకుతున్నాయని ఆ ప్రాంతాల్లో పటిష్ఠ నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. చెరువుల నీటి మట్టం, కట్ట పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు నివేదిక అందించాలన్నారు. వరద ఉధృతికి కొట్టుకుపోయిన రోడ్లు, కల్వర్టులు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న ఇండ్లపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జీపీ కార్యదర్శులు నివేదికలు ఇవ్వాలని, పంట పొలాలపై వ్యవసాయ అధికారులు నివేదికలు అందజేయాలన్నారు. విరిగిన విద్యుత్ స్తంభాలను గుర్తించి మరమ్మతులు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబర్లు 903 0632608, 180042 51123కు కాల్ చేయాలని సూచించారు. ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ చెరువు కట్టలకు గండ్లు పడితే అడ్డు వేసేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మత్తడి నీరు వెళ్లడానికి రెండు ఫీట్లు తొలగించైనా చెరువు కట్టలను రక్షించాలన్నారు. వరదలను దృష్టిలో ఉంచుకొని మోరంచపల్లి వాగు వెంబడి చెట్లను తొలగించాలని జెన్ కో అధికారులను ఆదేశించామని తెలిపారు. ఎస్పీ కిరణ్‌ఖరే మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలు, లోలెవల్ వంతెనల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీవో నారాయణరావు, డీఆర్డీవో నరేశ్, ఇరిగేషన్ ఈఈలు వెంకటేశ్వర్లు, తిరుపతి, యాదగిరి పాల్గొన్నారు.

ధర్మారావుపేట ఊర చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

గణపురం : మండలంలోని ధర్మరావుపేట ఊర చెరువును ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ సోమవారం పరిశీలించారు. రూ.1.70 కోట్లతో మరమ్మతు చేయగా వర్షాలతో పూర్తి స్థాయిలో నిండి మత్తడి పడుతుండగా చెరువు పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారివెంట ఆర్డీవో మంగీలాల్ ఐబీ ఎస్ఈ మోహన్‌రావు, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఈ బసవ ప్రసాద్‌గౌడ్, డీఆర్డీఏ పీడీ నరేశ్,తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీవో భాస్కర్, ఆర్ఐలు దేవేందర్, రహ్మద్ పాషా, ఏఈ సమ్మారావు, పంచాయతీ కార్యదర్శులు షఫీ, పుప్పాల శ్రీకాంత్, శరత్ చంద్ర, రాజు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు, సొసైటీ డైరెక్టర్ రాజేందర్, రవీందర్, రవీందర్ పాల్గొన్నారు.

ములుగు కోర్టు ఏపీపీ బదిలీ

ములుగురూరల్, జూలై 22 : ములుగు జిల్లా కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పావని హనుమకొండ 3వ మున్సిఫ్ కోర్టుకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో హన్స్నాబాద్ కోర్టు నుంచి బదిలీపై వచ్చిన రవికిరణ్ బాధ్యతలు స్వీకరించారు. కాగా, సోమవారం కోర్టు ఆవరణలో పావణికి బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ పావణిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కన్నయ్యలాల్, రామ్మోహన్‌రెడ్డి, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు వినయ్ కుమార్, కార్యదర్శి సునీల్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్యామ్‌ప్రసాద్, కోశాధికారి స్వామిదాస్, జిల్లా కోర్టు పీపీ సత్యనారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

కాటారం జడ్పీహెచ్ఎస్‌లో చోరీ

కాటారం, జూలై 22 : మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. శనివారం స్కూల్‌కు తాళాలు వేసి ఇంటికి వెళ్లిన ఉపాధ్యాయులు సోమవారం ఉదయం తిరిగి వచ్చే సరికి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. లోపలకి వెళ్లి చూసే సరికి హెచ్ఎంకు సంబంధించిన బీరువా పగలకొట్టి రికార్డులను మాయం చేసినట్లు తెలుస్తోంది. సోమవారం హెచ్ఎం పాఠశాలకు సెలవు పెట్టగా ఇన్‌చార్జి హెచ్ఎం సమ్మయ్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రేగులగూడెంలో జ్వర సర్వే

కాటారం, జూలై 22 : మండలంలోని రేగులగూడెంలో సోమవారం జ్వర సర్వే నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి శ్రీదేవి సందర్శించి డెంగీ, మలేరియా జ్వరాలు ప్రబలకుండా ప్రతి శుక్ర, మంగళవారాల్లో డ్రైడే పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

గర్భిణులను ఎంసీహెచ్ కిట్‌లో నమోదు చేయాలి

మహాముత్తారం, జూలై 22 : ప్రతి గర్భిణిని ఎంపీహెచ్ కిట్‌లో నమోదు చేయాలని జిల్లా ఎంహెచ్ఎన్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి అన్నారు. సోమవారం మండలంలోని ములుగుపల్లి పీహెచ్‌సీని డీపీవో చిరంజీవితో కలిసి పరిశీలించారు. ప్రతి గర్భిణిని ఫస్ట్ ట్రిమిస్టర్‌లో నమోదు చేయాలన్నారు.

భూపాలపల్లిలో 5.18, ములుగులో 6.95 సెంటీమీటర్ల వర్షపాతం

భూపాలపల్లి రూరల్, జూలై 22 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం ఉదయం 8:30 గంటల వరకు 5.18 సె.మీ సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మహదేవపూర్ మండలంలో 4.26 సె.మీ, మహాముత్తారం 5.46, పలిమెల 8.62, కాటారం 5.92, మల్హార్‌రావు 6.64, టేకుమట్ల 5.78, మొగుళ్లపల్లి 2.84, చిట్యాల 4.34, రేగొండ 4.86, గణపురం 3.24, భూపాలపల్లి మండలంలో 5.06 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

ములుగురూరల్: ములుగు జిల్లాలో ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు 6.95 సె.మీ వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ములుగు మండలంలో 6.56 సె.మీ, గోవిందరావుపేటలో 7.52, వెంకటాపూర్‌లో 88, వెంకటాపురం(నూగూరు)లో 9.76, తాడ్వాయిలో 6.74, కన్నాయిగూడెం 2.58, వాజేడులో 4.58, మంగపేటలో 4.06 సెంటీమీటర్ల వర్షపాత నమోదు కాగా, ఏటూరునాగారం మండలంలో అత్యధికంగా 12.02 సె.మీ వర్షపాతం నమోదైంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అన్నదాతల్లో భరోసా నింపిన లక్నవరం

27అడుగులకు చేరుకున్న నీటి మట్టం


జలకళతో నిండు కుండలా కనిపిస్తున్న లక్నవరం

గోవిందరావుపేట, జూలై 22 : అన్నదాతలకు అండగా నేను ఉన్నానంటూ ఏటా రెండు పంటలకు నీరందించే లక్నవరం నేడు కూడా వానాకాల వరిసాగుకు భరోసానిచ్చింది. సరస్సు సామర్థ్యం మొత్తం 33.5 అడుగు ఉండగా, రైతులకు 25 అడుగులకు చేరుకుంటే పంటలకు రందిలేదని ఆనందం వ్యక్తం చేశారు. కాగా, గత నెల రోజులుగా సరిగా వర్షాలు లేక రైతన్నలు ఈ విషయంపై దిగాలు చెందగా, మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు సోమవారం నాటికి లక్నవరం సరస్సు 27 అడుగుల నీటి మట్టానికి చేరుకుంది. వర్షాలు ఇలానే కురిస్తే మరో రెండు రోజుల్లో సరస్సు మత్తడి పడే అవకాశం ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు సరస్సులోకి వస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సరస్సులో బోటు షికారు సైతం టూరిజం అధికారులు ప్రారంభించగా పర్యాటకుల తాకిడి లక్నవరంకు పెరుగుతున్నది.

చెరువులో పడి వృద్ధురాలు మృతి

కాటారం, జూలై 22 : మండలంలోని గంగారం గ్రామానికి చెందిన సంతోషం మల్లమ్మ (75) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందింది. ఎస్సై అభినవ్ కథనం ప్రకారం.. గంగారంలోని మనువడు లక్ష్మణ్ వద్ద ఉంటున్న మల్లమ్మ కాటారంలోని కుమార్తె భవాని ఇంటికి అప్పుడప్పుడు వెళ్లి దవాఖానలో చూపించుకొని మందులు తెచ్చుకునేది. ఈ క్రమంలోనే ఈనెల 19న కూతురు ఇంటికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి అదృశ్యమైంది. బంధువులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. సోమవారం కాటారం ఆదర్శ కాలనీ వెనుకాల గల పాత చెరువులో శవమై కనిపించింది. దవాఖానలో మందులు తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యంలో మూత్ర విసర్జన కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఉంటుందని మృతురాలి మనువడు బాల్నె లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

గోవిందరావుపేట, జూలై 22 : మండలంలోని ఆయా గ్రామాల్లో రౌడీషీట్ నమోదైన వ్యక్తులు ప్రజలతో సత్ప్రవర్తనతో మెలగాలని పస్రా ఎస్సై కే కమలాకర్ సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో సోమవారం రౌడీషీటర్లు, పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

మండలంలోని నేతాజీనగర్ గ్రామ శివారులో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు.. సోమవారం ఎస్సై కమలాకర్ దాడులు చేశారు. పది మంది పేకాడుతుండగా, ఆరుగురు వ్యక్తులు పారిపోగా, నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.12,600 నగదుతో పాటు రెండు బైక్‌లు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నింధితుల్లో నేతాజీనగర్ గ్రామానికి చెందిన వంక సురేశ్, కొప్పుల సాయి, రూప్‌సింగ్, పస్రా గ్రామానికి చెందిన గార్ల శ్రీనివాస్ ఉన్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

కాటారం, జూలై 22 : మండలంలోని కిష్టంపేట సమీపంలో కాటారం–మంథని ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవరాంపల్లికి చెందిన మారపాక అంజితో పాటు కిష్టంపేటకు చెందిన పట్టెం మల్లేశ్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. అంజి బైక్‌పై మండలకేంద్రం నుంచి దేవరాంపల్లికి వెళ్తున్నాడు. మల్లేశ్ ఇంటి నుంచి రోడ్డు పక్కన నడుచుకుంటూ ధన్వాడ వైపు వెళ్తున్నాడు. మల్లేశ్‌ను బైక్‌తో అంజి ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. తల, ముక్కుకు తీవ్రగాయాలైన అంజి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలించినట్లు వైద్యసిబ్బంది తెలిపారు.

పురుగుల మందు తాగి జీపీ కార్మికుడి ఆత్మహత్య

వెంకటాపురం(నూగూరు), జూలై 22 : పురుగుల మందు తాగి జీపీ కార్మికుడు మునిగల శ్రీనివాస్(55) ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని వీరభద్రారం గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్సై తిరుపతిరావు కథనం ప్రకారం.. జీపీ కార్మికుడిగా పని చేస్తున్న శ్రీనివాస్ మద్యానికి బానిసవడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు నాగభూషణం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలి

మాట్లాడుతున్న ఆదివాసీ జేఏసీ నాయకులు

మంగపేట, జూలై 22 : ఇటీవల ప్రభుత్వం చేసిన రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మాట్లాడుతూ రైతులందరికీ రుణమాఫీ కాకపోవడంతో పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మండల ఆదివాసీ జేఏసీ నాయకులు ఆదినారాయణ, నాగరాజు, నర్సింగరావు, తిరుమల్‌రావు, సారయ్య, నవీన్, సమ్మయ్య, నగేశ్ పాల్గొన్నారు.

రామప్పలో ఎస్పీ పూజలు

వెంకటాపూర్, జూలై 22: మండలంలోని రామప్ప ఆలయాన్ని సోమవారం జిల్లా ఎస్పీ శబరీష్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మండపంలో వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. ఎస్సై సతీశ్, ఏఎస్సై సాంబారావు ఉన్నారు.

విద్యార్థులకు నగదు పంపిణీ

ఏటూరునాగారం, జూలై 22 : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు పూర్వ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి నగదును పూర్వ విద్యార్థుల ద్వారా అందజేశారు. ఎస్బిందుసాయి లతకు రూ. 6వేలు, పీ చైత్రకు రూ. 5 వేలు, యూ శరణ్యమౌలి, జీ తేజశ్రీకి రూ. 4 వేలు చొప్పున సోమవారం అందజేశారు. చదువులో ప్రోత్సహించడంలో భాగంగా ఈ నగదును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్‌రావు, ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు ప్రభాకర్, మహేశ్, వెంకటేశ్వర్లు, రమేశ్, సారయ్య, శ్రీనువాస్, సతీశ్ పాల్గొన్నారు.

19 ఫీట్లకు చేరుకున్న గణప సముద్రం

గణపురం, జూలై 22: ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు నీటిమట్టం 19 ఫీట్లకు చేరుకున్నది. అలాగే అప్పయ్యపల్లి, వెత్తర్లపల్లి గ్రామాల మధ్యలో ఉన్న మోరంచవాగు ఉధృతంగా ప్రవహించడంతో మండల కేంద్రానికి వాఘువతలి గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి.

రాకపోకలకు బంద్

పలిమెల, జూలై 22 : మండలంలోని ముకునూరు గ